విశాలాంధ్ర
అనకాపల్లి
శుక్రవారం 5, జూలై, 2024





## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – కె.కోటపాడు: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంఈఓ డివిడి ప్రసాద్ అన్నారు. గురువారం రొంగలి, నాయుడుపాలెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల్లో అతిసారం రావడానికి గల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలన్నారు. తల్లిదండ్రులు సమావేశాలకు ఆరోగ్య కార్యకర్తలను కూడా ఆహ్వానించాలన్నారు. భోజనానికి ముందు కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలి అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం పరిశుభ్రంగా ఉండాలని, వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలన్నారు. వండిన ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు సూరిబాబు ఏఎన్ఎం సత్యవాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి

విశాలాంధ్ర – పాయకరావుపేట: దివంగత వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జీవిఆర్ నగర్ వద్ద ఉన్న మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నగేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, యాళ్ల వరహాల బాబు, దగ్గుపల్లి సాయి బాబా, వెలుగుల అర్జున్ రావు, డాక్టర్ గురు ప్రసాద్, యాళ్ల సన్నబాబు, నారపురెడ్డి పద్మావతి, జగతా శ్రీను, సూర్య ప్రకాష్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మోహన్ రంగ జయంతి ఆయా గ్రామాల్లోని కాపు నాయకులు ఘనంగా నిర్వహించారు.

## విజృంభిస్తున్న మలేరియా జ్వరాలు

విశాలాంధ్ర – చీడికాడ: మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన చెరుకుపల్లి గ్రామంలో మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఓలాబు గ్రామంలో పలువురు జ్వరాలతో బాధపడుతున్నారు. గురువారం కోణాం సంతలో ఎంటకోట పెరినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చెరుకుపల్లి గ్రామానికి చెందిన ఒక విద్యార్థి గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడడంతో రక్త పరీక్షలు చేయించగా అతనికి మలేరియా జ్వరం నిర్ధారణ కావడంతో అవసరమైన మందులు పంపిణీ చేశారు. వైద్య అధికారులు స్పందించి ఏజెన్సీ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

విశాలంధ్ర –అచ్యుతాపురం: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారిణి కళ్యాణి అన్నారు. గురువారం హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొండకర్ల గ్రామంలో చిన్న పిల్లలలో అతిసార నివారణ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికా రిణి కళ్యాణి మాట్లాడుతూ అతిసార వ్యాధి ప్రమాదకరమని, లక్షణాలు తీవ్రమైతే వెంటనే వైద్యసేవలు పొందాలన్నారు. పరిసరాల అపరిశుభ్రత, కలుషిత ఆహారం, కలుషిత త్రాగునీటి వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, కాచి చలార్చిన నీటిని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్, వైద్య సిబ్బంది రమ్య, లక్ష్మి, నాగేశ్వరరావు, రమణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే లక్ష్యం

విశాలాంధ్ర – బుచ్చయ్యపేట: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అరికట్టడానికి ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండాలని సత్సంకల్పంతో ఈవో జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో పలు చర్యలు చేపడుతున్నారు. వాటర్ ట్యాంకులు, చేతి బోర్లు, వంటి ఇతర సముదాయాల దగ్గర నీటి నిల్వలు లేకుండా దోమలు బెడదను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు.

# అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలి

### వాడవాడలా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: విప్లవ వీరుడు అల్లూరి భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో జరిగాయి. దొరబాబు అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారని, శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవన్నారు. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేవని అన్నారు. సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై ఎన్ భద్రం మాట్లాడుతూ పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారని అటువంటి సందర్భాల్లో మన్యంలో అసలైన విప్లవాన్ని అల్లూరి చూపించారన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాకసి శ్రీనివాసరావు, కోరిబిల్లి శంకరరావు, విత్తనాల పోతురాజు, వియ్యపు రాజు, బాబ్జీ, చిన్ని, తాతాజీ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: బ్రిటిషు పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంత విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని మండలంలో చీడిగుమ్మల, చోద్యం గ్రామాలలో సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోరాటం మరువలేనిదని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని కొనియాడారు. భారత దేశాన్ని కాపాడిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో దేశ సంపదను కాపాడవలసిన ప్రభుత్వాలు గత పది సంవత్సరాలు పాటు పాలించిన నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టడం, ప్రజల ఆస్తులను అమ్మడం, ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం అనేది చాలా దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రజా సంఘ నాయకులు ఎల్.వి.రమణ, జి.రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ వి.మాణిక్యం మర్రి అప్పలనాయుడు, కిల్లాడ అప్పలనాయుడు, గోలు కొండ సత్యనారాయణ, బాబులు, ఎల్.సత్యనారాయణ, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేడీపేటలో: ప్రతీఒక్కరూ అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గొలుగొండ మండలం కృష్ణదేవి పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ సృజన, ఎస్పీ మురళీకృష్ణ పాల్గొన్నారు. ముందుగా అల్లూరి, గంటందొర సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో యువత భావితరాలకు ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు. అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అల్లూరి అని కొనియాడారు. అల్లూరి పార్కును టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి బదిలీపై వెళుతుండడంతో ఆయనను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సత్కరించారు. ముందుగా వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే 2018 ఈటీవీలో పాడుతా తీయగాలో విన్నర్‌గా నిలిచిన సింగర్‌తో పుణ్యభూమి నాదేశం పాట పాడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, డి.ఎఫ్.ఓ లక్ష్మణ్, ట్రైనింగ్ డిఎఫ్ఓ, జిల్లా స్థాయి అధికారులు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ పాల్గొన్నారు.

మునగపాక: తిమ్మరాజుపేట గ్రామంలో అంబరాన్నంటిన శ్రీ అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు బీవీ రమణ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, దొడ్డి భాస్కరరావు, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, టీడీపీ నాయకులు పచ్చికోరు నర్సింగరావు, రేణుక, ప్రసాద్, స్కూల్ కమిటీ అధ్యక్షులు కర్రి కృష్ణ పాల్గొన్నారు.

రాంబిల్లి: విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని రాంబిల్లిలో గురువారం క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలాధ్యక్షులు శిరీష, శ్రీనుబాబు, పి.కిషోర్ రాజు, అనకాపల్లి పార్లమెంట్ బిజెపి కన్వీనర్ బివిఎస్ వర్మ, అనకాపల్లి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జేవీఎస్ రాజు, రాంబిల్లి మండల మాజీ అధ్యక్షులు కే.రఘుబాబు, జి.హుజూర్ రాజు, వర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమం ఇండియా కూటమి ఆధ్వర్యంలో సీతారామరాజు తిరుగాడిన మండలంలోని గోపాలపట్నం గ్రామం వద్ద ఉన్న సీతమ్మ వారి మెట్ట కొండ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్‌రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలవరపు అప్పలరాజు, బత్తుల రామకృష్ణ, నాని తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.స్వప్న, ఈఓపీఆర్డీ సిహెచ్. చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, వైసీపీ నాయకులు వీసం రామకృష్ణలు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అలుపెరగని వీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైఎస్ ఎంపీపీ వీసం నానాజీ, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, ఎంపిడివో శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు, వేంపాడు క్షత్రియ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని వాడచీపురు పల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ ఉపాధి కూలీలతో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు సేవలను కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల కోసం ఉద్యమించడమే కాకుండా ఆయన దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. నేటి ప్రభుత్వాలు మాత్రం అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వాలు గిరిజనుల హక్కులు, చట్టాలను తుంగలోకి తొక్కుతున్నాయన్నారు. తమ హక్కుల కోసం రైతులు, గిరిజనులు, కార్మికులు పోరాడుతున్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో అల్లూరి పాత్ర కీలకమని, అసలు సిసలైన దేశభక్తి కలిగిన వ్యక్తి అల్లూరి సీతారామ రాజే అని పేర్కొన్నారు. ఉపాధి హామీ కార్మికుల సంఘం సిఐటియు నాయకులు పార్వతి, కాసులమ్మ, వరలక్ష్మి, రత్నం, ధనలక్ష్మి, నూకాలమ్మ, అప్పల నరసమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కశింకోట: మండలంలోని గుబ్బారు గ్రామంలో జీఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో మన్యం వీరుడు బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రమణమూర్తి మాట్లాడుతూ సీతారామరాజు చిన్నతనంలోనే ఒక యోగి వద్ద రాజరాజేశ్వరి ఉపాసన దీక్ష తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గొంతిన చిరంజీవి, అచ్చర్ల టీడీపీ అధ్యక్షులు నయనంశెట్టి రమణారావు, తాళ్లపాలెం టీడీపీ అధ్యక్షులు పులింగల రమేష్, మండల టీడీపీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకు నాయుడు, పాల సంఘం అధ్యక్షులు పప్పల అప్పారావు, ఉప్పులూరు అప్పలనాయుడు, మల్ల బాబు, మల్ల సూర్యారావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఆంధ్రా ప్రసాద్, మాజీ సర్పంచ్ సిదిరెడ్డి శ్రీను, పచ్చికొర శీను, కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను, బొద్దపు గోపి, బుద్ధ శేషు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో గుడివాడ, గుర్రాజుపేట, ధర్మవరం, లింగరాజుపాలెం గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల కోసం అల్లూరి సీతారామరాజు పోరాటం ఎప్పటికీ మరువలేనిదిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నల్లపరాజు వెంకటరాజు, పి. శ్రీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: చోడవరం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్, కార్యాలయ సిబ్బంది అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో తన గుండెలను ఫణంగా పెట్టిన మహా దేశ భక్తుడు సీతారామ రాజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.టీ, ఆర్.ఐ, వీ.ఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు. మండలం గోవాడ గ్రామంలో చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక వెంకట సత్యరావు ఆధ్వర్యంలో విప్లవ వీరుడుకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఏడవాక చిన్నంనాయుడు, సరకాన సన్నిబాబు, నక్క శ్రీను, ఏడువాక రాము, మజ్జీ అనాథ్, సేనాపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, చింతకాయల సన్యాసి పాత్రుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్ద బొడ్డేపల్లి వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, సచివాలయాల కోఆర్డినేటర్ తమరాన శ్రీను, పార్టీ నాయుకులు పెట్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నామవరం ఉపాధి పనుల్లో రూ.21.70 లక్షలు అవకతవకలు

### – గ్రామసభ జరుగుతుండగానే బయటకు వెళ్లిపోయిన వీఆర్పీ

విశాలాంధ్ర – పాయకరావుపేట: వలసలు నివారించేందుకు, ఉన్నచోటే పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో తవ్వే కొద్ది అవకతవకలు బయట పడుతున్నాయి. ఇప్పటికే ఈదటం గ్రామంలో రూ. 36.16 లక్షలు అవకతవకలు జరిగినట్లుగా గుర్తించగా, మండలంలోని నామవరం గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సుమారు రూ. 21.70 లక్షలు అవకతవకులు జరిగినట్లుగా గురువారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో తనిఖీ బృందం వెల్లడించింది. గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు గ్రామంలో రూ. 54 లక్షలతో 87 పనులు చేశారు. ఇందులో రూ. 17.10 లక్షలు కొలతల తేడాలు ఉన్నట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించి గ్రామ సభలో వెల్లడించారు. అలాగే 3,47,296 రూపాయలు పనులు చేసిన వారికి కాకుండా ఇతరుల బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు గుర్తించారు. 1,02,634 రూపాయలు బినామీల పేరుతో డబ్బులు డ్రా చేసినట్లు సామాజిక తనిఖీలో వెల్లడించారు. పునాదులు వరకు ఇంటి నిర్మాణం చేపట్టగా రూఫ్ లెవెల్ కు బిల్లులు చేసి 15,970 డ్రా చేసినట్లు గ్రామ సభలో వెల్లడించారు. ఒకే ఇంటికి రెండు పేర్లు పెట్టి 19,584 డ్రా చేసినట్లు తెలిపారు. ఇంటి స్థలం లేకుండానే గొంప సత్యవతి పేరుమీద రూ. 45 వేలు హౌసింగ్ పేమెంట్లు చేశారని, ఇళ్ల స్థలం లేకుండానే కొరిమి ధనలక్ష్మి పేరు మీద 4 హౌసింగ్ స్కీములు పెట్టారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక తనిఖీ బృందం గుర్తించిన అవకతవకలను గ్రామ సభలో చదివి వినిపిస్తుండగా వీఆర్పీ దాసరి రామస్వామి పై గ్రామస్తులు, ఉపాధి కూలీలు, నాయకులు విరుచుకు పడడంతో గ్రామసభ జరుగుతుండగానే వీఆర్పీ అక్కడ నుండి వెళ్లిపోయారు. దీంతో గ్రామసభలో గందర గోళ పరిస్థితులు నెలకొన్నాయి. అవకతవకలకు పాల్పడిన వీఆర్పీని తొలగించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి బి. పోలి రాజు, ఏ.పీ.ఓ.హేమలత, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున చారి, కురందాసు శివ, గొర్ల లక్ష్మీనారాయణ, కోన సత్తిబాబు, గొర్ల బాబ్జి, కొరిమి శ్రీనివాస్, కొరిమి శివ, కొరిమి సూరిబాబు, షేక్ వెంకా సాహెబ్ పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ సక్సెస్

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ఓ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం జరిగిన విద్యాసంస్థల బందు విజయవంతమైంది. బందుకు సహకరించమని విద్యార్థి సంఘాలు ముందుగానే ప్రైవేట్ స్కూళ్లను సంప్రదించడంతో వారు స్వచ్ఛందంగానే స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాల మాత్రం ఓపెన్ చేయడంతో విద్యార్థి సంఘ నాయకులు ఆ స్కూళ్లకు వెళ్లి దగ్గరుండి బందుకు సహకరించమని కోరడంతో మధ్యాహ్నం నుంచి స్కూళ్లకు సెలవు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మామిడి రమణ మాట్లాడుతూ నీట్ పరీక్షలు నీట్ గా స్కామ్ చేసేసారని అన్నారు. అసమర్థ ఎన్‌టీఏ రద్దు చేయాలని అదే విధంగా ఈ నేషనల్ టెస్ట్ ఏజెన్సీ వల్ల నెట్ పరీక్ష కాకుండా ఇతర పరీక్షలు కూడా లీకేజీకి ఎన్‌టీఏ ఉపయోగపడుతుందన్నారు . ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.బాబ్జి మాట్లాడుతూ నెట్, నీట్ పరీక్షల అవకతవకలు జరగడానికి కారణం ఎన్‌టీఏ ఏజెన్సీ బాగా ఉపయోగపడిందని, దీని వల్ల విద్యార్థి జీవితాలని రోడ్డుపాలు చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షను రాష్ట్ర ప్రభుత్వంకు అప్పగించాలని అన్నారు. దీనివల్ల ఎంతోమంది విద్యార్థులు రోడ్డును పడిపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఇలా జరగకుండా ఇప్పటినుంచైనా సరైన శిక్షలు అమలు చేసి దీనికి కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు హరీష్, సింహాద్రి, కుమార్, తరుణ్, రాజేష్, సందీప్, సతీష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: ఎస్.ఎఫ్.ఐ. ఏ.ఐ.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో పాయకరావుపేటలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ. పాయకరావుపేట డివిజన్ కార్యదర్శి శ్రీను మాట్లాడుతూ నీట్ పరీక్షలు నీట్ గా స్కామ్ చేసేసారని విమర్శించారు. అసమర్థ ఎన్ టి ఏ రద్దు చేయాలని, నీట్ పరీక్ష కాకుండా ఇతర పరీక్షలు కూడా లీకేజీకి ఎన్ టి ఏ ఉపయోగపడుతుందన్నారు. ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్య అణచివేత అపాలన్నారు. అదేవిధంగా రాష్ట్రాల్లో పాఠశాలల మూసివేతని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల ఎంతోమంది విద్యార్థులు స్కూలుకి దూరమై తక్కువ వయసులో పనులకు వెళ్లే పరిస్థితి ఉందని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, రాజేష్, సింహాద్రి , రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం మనం పని చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – యలమంచిలి: ప్రజల కోసం మనం పని చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. నేను ఏ రోజైతే ప్రజల కోసం పనిచేయలేదో ఆ రోజే రిజైన్ చేసి వెళ్ళిపోతా ప్రజల కోసమే పని చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రతినిధులు అందరూ పార్టీలతో సంబంధం లేకుండా పని చేయాలని అన్నారు. జల్ జీవన్ మెషిన్‌పై నాయకులకు అవగాహన ఉండాలన్నారు. అలాగే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధిని అందరూ సూపర్ సర్పంచ్ అనిపించుకోవాలి అనుకుంటే నాతో కలిసి పనిచేయాలని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవిందు, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఆర్ వన్ యాప్ డౌన్‌లోడ్‌పై శిక్షణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మండల పరిషత్ కార్యాలయంలో పిఆర్ వన్ యాప్ డౌన్లోడ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యాప్ డౌన్లోడ్ చేసి శానిటేషన్, క్వాలిటీ వాటర్, స్టాక్ డీటెయిల్స్ మూడు వాటిని నమోదు చేసే విషయమై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సిహెచ్.చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు జె.చంద్రశేఖర్, బి.ఏ.బి.ఎల్. మూర్తి, వై.సత్యనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## హెరిటేజ్ పాడిరైతులకు ఏరువాక బోనస్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ఉమ్మడి విశాఖ జిల్లా పాడిరైతులకు ఏరువాక బోనస్ 2 కోట్ల 32 లక్షలు

విడుదల చేసినట్లు డెయిరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్‌రావు అన్నారు. గురువారం స్థానిక హెరిటేజ్ ప్లాంటును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తుందన్నారు. డెయిరీ రీజనల్ మేనేజర్ పి.తులసినాయుడు మాట్లాడుతూ పాలకు అధిక ధర చెల్లిస్తూ, పాడిరైతులకు అండగా ఉంటుందన్నారు. పాడిరైతుల పశువులకు రాయితీపై కృత్రిమ గర్భాధారణ రూ.50, కృత్రిమ గర్భాధారణ (ఆడదూడ జన్మించుటకు) రూ.500కు చేస్తున్నట్లు తెలిపారు. పాడిరైతులకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, ఉమ్మడి విశాఖ జిల్లా మేనేజర్లు, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

## జీవాల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర - కె.కోటపాడు: మేకలు గొర్రెల పెంపకందారులు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే జీవాలు మృత్యువాత పడకుండా కాపాడుకోవచ్చునని పశు వైద్య సహాయ సంచాలకులు దినేష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక

పశువైద్య ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడారు. గొర్రెల్లో సీజనల్‌గా వచ్చే న్యూమోనియా జబ్బుతో ఎక్కువగా మృత్యువాత పడతాయి అన్నారు. ప్రతి మూడు నెలలకోసారి నట్టల నివారణ మందును వాడాలన్నారు. ప్రభుత్వం సంవత్సరంలో రెండు దఫాలు ఉచితంగా ఇస్తుందని, మరో రెండు దఫాలు పెంపకందారులు కొనుగోలు చేయవలసి ఉంటుంది అన్నారు. క్రమం తప్పకుండా ఈ మందును వాడినట్లయితే 90 శాతం మరణాలు తగ్గించుకోవచ్చు అన్నారు. వర్షాకాలంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మేకలు, గొర్రెలకు సంబంధించి ఎటువంటి రోగాలు సంభవించిన గ్రామాల్లో ఉన్న పశువైద్య సహాయకులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం 5వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డివిజనల్ ఇంజనీర్ వీడీవీ రామకృష్ణారావు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఫిడర్ పరిదిలో ఉన్న ఏరియా ఆసుపత్రి, పోలిస్ స్టేషన్, బొంతువీధీ, కొత్తవీధీ, తురకబడి, వెలమవీధీ, గచ్చపువీధి, అబీద్ సెంటర్ తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని డివిజనల్ ఇంజనీర్ రామకృష్ణా రావు తెలిపారు.

## అదుపుతప్పి మినీ వ్యాన్ బోల్తా

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో గోకులపాడు జాతీయ రహదారిపై మినీ వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది.

వివరాల్లోకెళ్తే విశాఖపట్నం నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న మినీ వ్యాను బుధవారం రాత్రి వెళ్తున్న సమయంలో అదుపుతప్పి సైడ్ ఉన్న కాల్వ పైకి దూసుకుని వెళ్లి బోల్తా పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

## వైభవంగా వంగవీటి రంగా జయంతి

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గెడ్డపాలెం, ఉప్పరాపల్లి, యస్. రాయవరం గ్రామాల్లో వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

పరవాడ: వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను

జీవీఎంసీ పరిధి 79వ వార్డు లంకెలపాలెం కూడలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. వరవాడ తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మడక రమేష్ నాయుడు తదితరులు రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తూ అసువులు బాసిన వంగవీటి మోహనరంగాను ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది ఏదో ఒక చోట ఆయన విగ్రహాలు ఆవిష్కరణ చేస్తూనే ఉన్నారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్న వంగవీటి మోహనరంగా చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు కె. వాసుదేవరావు, బిజెపి నాయకుడు బంతికోరు గోవిందరాజు,రాఘువా పురపు శ్రీనివాస్ కుమార్, గొల్లవిల్లి నానాజీ, సంపంగి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పరవాడ: వాడచీపురుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాడ చీపురుపల్లి, నాయుడుపాలెం, తిక్కవానిపాలెం, ముత్యాలమ్మపాలెం, దళాయిపాలెం, దోసూరు, నునవర్తి తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే పెదముషిడివాడ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా పెదముషిడివాడ, విజయరాంపురం, గండివానిపాలెం, నక్కవానిపాలెం, లంకెలపాలెం, గొన్నవానిపాలెం, ఇ.మర్రిపాలెం, కన్నూరు, మంత్రిపాలెం ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం గంట1గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. దీనిలో భాగంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశ బోధన సమయంలో తరగతులను సందర్శించి బోధనపైన విద్యార్థుల యొక్క పుస్తకాల నిర్వహణపై డీఈఓ తనిఖీ నిర్వహించారు. నోట్ బుక్స్ వర్క్ బుక్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణకు సంబంధించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ఉపాధ్యాయులైన ఈ వరలక్ష్మి తోటిఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థులను ఆదుకునేందుకు గిరిజన సేవ ఏర్పాటు

విశాలాంధ్ర - పాయకరావుపేట: గిరిజన విద్యార్థులను ఆదుకునేందుకు తుని, పాయకరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సేవ పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

గిరిజన సేవా కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు మండలంలోని గిరిజన విద్యార్థులకు బట్టలు, ఆట వస్తువులు, చెప్పులు తదితర పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన వాహనాన్ని గురువారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కె.కిషోర్ రెడ్డి, సెక్రటరీ పి. శ్రీనివాస రెడ్డి, గిరిజన సేవ ప్రాజెక్ట్ చైర్మన్ ఎం.రాజారెడ్డి, కో చైర్మన్ సి.హెచ్.అయ్యప్ప రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కె. రామలింగా రెడ్డి, కె.నారాయణరెడ్డి, ఎస్.సురేష్ రెడ్డి, కె. అజయ్ రెడ్డి, ఎస్.మణికంఠ రెడ్డి, టి.సంజీవరెడ్డి, కె.కిరణ్ రెడ్డి, డి.సతీష్ రెడ్డి, ఎన్. శ్రీనివాస రెడ్డి, ఎన్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి

## జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో ఏఎల్ పురం గ్రామంలో ఉపాధ్యాయులు పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైత్రి గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలియజేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా మైత్రి గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన అల్లూరి నిలువెత్తు విగ్రహాన్ని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అల్లూరు నడయాడిన ప్రాంతం కావడంతో ప్రతి ఒక్కరు గుండెల్లో అల్లూరి చిరస్థాయిగా నిలిచి ఉన్నారని ఆయన అన్నారు. మనపూర్వీకులను మరిచిపోయిన దేశం కోసం గిరిజన ప్రజానీకం కోసం పాటుపడిన అల్లూరిని నిత్యం స్మరించుకుంటూనే ఉంటారని ఎస్పీ అన్నారు. మైత్రి గ్రంథాలయం అభివృద్ధికి తాను ఎక్కడికి బదిలీపై వెళ్లిన తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు. కొయ్యూరు సర్కిల్ సిఐగా పనిచేసిన సోమశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన మైత్రి గ్రంథాలయం దిన దినాభివృద్ధి చెందుతుందని పలువురు వ్యక్తులు కొనియాడారు.

అలాగే ఇంటర్ పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గతంలో ఇక్కడ పనిచేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఏ స్వామి నాయుడు, సోమశేఖర్, ఉదయ్ కుమార్, ప్రస్తుతం ఉన్న సీఐ వెంకటరమణ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, స్థానిక సర్పంచ్ లోచల సుజాత, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఎల్వి రమణ, డాక్టర్ రాజశేఖర్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎపిటిఎఫ్ మండల శాఖ సభ్యత నమోదులో భాగంగా రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతి రాజు వివిధ పాఠశాలలను సందర్శించి ప్రధానంగా ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారము జీవో 117 ను రద్దు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలో కొనసాగించాలని ప్రాథమికోన్నత పాఠశాలలో అన్ని పాఠశాలలకు సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమకాలు చేయాలని, తెలుగు పండితుల కు ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. ఈ జిల్లాలో ఉన్న దాదాపు 66 మంది తెలుగు పండితులను గ్రేడ్ వన్ గా ప్రమోషన్స్ ఇవ్వాలని ,ప్రాథమిక పాఠశాలలో 2019 ముందున్నటువంటి మూడు నాలుగు ఐదు తరగతులను పునరుద్ధరించి ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతిల వరకు ఉండేటట్లుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల 2023 లో మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాల కు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే మైదాన ప్రాంతాలకు తక్షణమే బదిలీ ఉత్తర్వులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు

కేకేఎల్ఎం ధర్మ రావు, అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పి వై. శ్రీనివాసరావు, ఎస్. రాయవరం మండల శాఖ అధ్యక్షులు జి. సునీల్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరావు రిటైర్డ్ ఉపాధ్యాయులు బి. జోగినాయుడు, అల్లు అప్పలరాజు, బి. సింహాచలం, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ ముఖ్య సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - చోడవరం: నీట్ ప్రవేశ పరీక్ష, యూజిసి నెట్ లీకేజీలను వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.ఓ. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ చోడవరంలో విజయవంతమైంది. చోడవరం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నుండి కొత్తూరు వరకు ర్యాలీ, మానవహారం చేసారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.ఓ.బిరాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ఒక రోజు ముందే ప్రశ్నా పత్రం సోషల్ మీడియాకు లీక్ కావడం, ముందుగా ప్రకటించిన ఫలితాలు తేదీ జూన్ 14 కంటే ముందు నాలుగో తేదీన అంటే దేశ ఎన్నికల ఫలితాలు రోజు విడుదల చేయడం, ఇప్పటివరకు ఎప్పుడు రానటువంటి విధంగా 67 మందికి 720 కి 720 మార్కులు రావడం వారిలోనూ ఆరుగురు ఒకే సెంటర్ విద్యార్థులు కావడం ఇవన్నీ కూడా నీట్ ఎగ్జాం స్కామ్ జరిగిందని చెప్ప దానికి నిదర్శనాలుగా ఉన్నాయన్నారు. కాబట్టి నీట్ ప్రవేశ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, నీట్ పరీక్ష నిర్వహించడంలో జరిగిన స్కాములపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత పూర్తిస్థాయిలో సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్రీకరణను, కార్పొరేట్లను ప్రోత్సహిస్తున్న నీట్, సి.ఈ.యు.టి తరహా పరీక్షలను రద్దు చేయాలని, ఈ నీట్ పరీక్షల స్కాంపై ఏ.పి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలే నిర్వహించేటట్లు చూడాలని, దేశవ్యాప్తంగా విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను తక్షణమే ఏర్పాటు చేయాలని, ఇప్పటి వరకు జరిగిన పేపర్ లీకేజీలు, స్కామ్ లపై సమగ్రమైన విచారణ జరిపించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ అనకాపల్లి జిల్లా కో - కన్వీనర్ ఎ.మౌనిక, సభ్యులు వై.ధరణి, బి.రాజేష్, రామకృష్ణ, పి. వంశీ, టి.అర్జున్ 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

# సేవలు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - కసింకోట: ఆర్టీసీలో పనిచేస్తూ 2022 జనవరి 1న రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఒకవేళ చనిపోయి ఉంటే వారి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ ప్రెసిడెంట్ విత్తనాల పోతురాజు, కార్యదర్శి ఎస్.వి.వి.సత్యనారాయణ, కోశాధికారి మామిడి విష్ణు, పబ్లిసిటీ సెక్రటరీ డి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో కోరారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు వారి ఐడెంటి కార్డు, సెల్ నెంబర్, మృతి చెందిన ఉద్యోగుల భార్య, వారసులు ఉద్యోగి యొక్క ఐడెంటి కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, భార్య బ్యాంకు పాస్ పుస్తకం మొదటి పేజీ జిరాక్స్ తీసుకొని సెల్ నెంబర్‌తో ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12:00 వరకు, ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సు పాసుల కౌంటర్ వద్ద ఉండే రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులకు అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రెసిడెంట్ విత్తనాలు పోతురాజు సెల్ నెంబర్:9603358566 సంప్రదించాలని తెలిపారు.

# గంజాయి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

విశాలాంధ్ర - గొలుగొండ: గంజాయి మత్తు పదార్థాలు బారిన పడి యువతి యువకులు ఎందరో తమ తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిలుస్తున్నారని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. గురువారం గొలుగొండ మండలం కృష్ణ దేవి పేటలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా పార్కులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలు చదువుకుంటారనే ఆశతో అనేక ప్రయాసలకు గురై తల్లిదండ్రులు పంపిస్తే విద్యార్థులు విద్యాసంస్థల్లోనూ, హాస్టల్లో గంజాయి మత్తు పదార్థాలు వంటివి సేవిస్తూ తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. వీటిపై జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ఉక్కుపాదం మోపాలని అవసరం అయితే ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికి గంజాయి రవాణా అవుతుందో తాను తెలియజేస్తానని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు సమాధులను చోట కూడా రాత్రి సమయాల్లో మందు సేవించడం గంజాయి వంటివి సేవిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇకనైనా ఈ మహమ్మారి గంజాయిని పూర్తిగా అణిచివేయాలని ఆయన అన్నారు. ఈ

కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ చిరంజీవి రాజు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, నర్సీపట్నం డిఎఫ్ఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయినట్లు ఎస్ఎఫ్ఐ మండల బాధ్యులు జి.అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలు నీట్‌గా స్కామ్ చేసారని అన్నారు. ఈ నేషనల్ టెస్ట్ ఏజన్సీ వల్ల నీట్ పరీక్ష కాకుండా ఇతర పరీక్షలు కూడా లీకేజికి ఎన్‌టిఎ ఉపయోగపతుందన్నారు. అదేవిధంగా నీట్ పరీక్షలు వ్రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఐఐఐ ముంబాయి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సీటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలో స్వేచ్ఛ వ్యక్తి కరణ ప్రజాస్వామ్య అనీచివతే చర్యలు ఆపాలని తెలిపారు. ఈ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వై సురేష్, బి శివ రామకృష్ణ, యోగేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజీ 3
శుక్రవారం 5, జూలై, 2024

# అల్లూరి పార్కులో చిత్ర కళామందిరం ప్రారంభం

విశాలాంధ్ర – గొలుగొండ: జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో ఏ.యల్.పురం అల్లూరు పార్కులో ఏర్పాటుచేసిన చిత్రకళా మందిరాన్ని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ చిరంజీవి రాజు, రవి పటాన్ శెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్రకళా మందిరంలో ఏర్పాటుచేసిన అల్లూరి చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ అల్లూరి పార్క అభివృద్ధి గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలోని అభివృద్ధి జరిగిందని, గత వైసిపి ప్రభుత్వంలో కోటి24 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని నాయకులు ప్రకటించారు కానీ ఒక రూపాయి కూడా విడుదల కాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం స్పీకర్‌ను పడాల వీరభద్రరావు శాలువతో

సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్, నర్సీపట్నం ఆర్డిఓ జయ రామ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర – చోడవరం: అంగన్వాడీలకు కనీస జీత భత్యాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు కాంప్ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను బట్టి అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ కు కనీస జీత భత్యాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 1999 నుండి రావికమతం సమగ్ర శిశు సంరక్షణ ప్రాజెక్టు పరిధిలో పని చేస్తూ రూ 500లు నుండి రూ.11,500లు వరకు ఆయా ప్రజా ప్రతినిధులు, అధికార ప్రభుత్వాలు పెంచిన విషయాన్ని తెలియజేసారు. ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి అని, ప్రభుత్వం ఇస్తున్న జీతంతో కుటుంబాలతో నెట్టుకు రావడం కష్టమవుతొందన్నారు. తమ జీత భత్యాలు విషయంపై అధికార ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

# విద్యతోనే ఉన్నత స్థాయికి

విశాలంధ్ర – అచ్యుతాపురం : విద్యతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని మాజీ సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాష్ అన్నారు . గురువారం విశాఖ డెయిరీ డైరెక్టర్ సేనాపతి గౌరీభీమ శంకర్రావు వర్ధంతి సందర్భంగా తన కుమారుడు కోడలు సాయి వంశీ , స్వప్న దంపతులు చేతుల మీదగా హైస్కూల్లో విద్యార్థులకు డైరీలు పంపిణీ చేశారు . ఈసందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ విద్యా , వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు . ప్రతిరోజు విద్యార్థులకి హెూమ్ వర్క్ ఇచ్చి డైరీలో నమోదు చేయాలని ప్రతి నెల తప్పకుండా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి బాగా చదువుతున్న పిల్లలను ప్రోత్సహించడంతోపాటు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ తల్లిదండ్రులకు తగు సూచనలు చెప్పాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సేనాపతి నాయుడు, సేనాపతి వెంకటేష్ , గౌతు రాంబాబు ,,పీలా కాసుబాబు , భీమిని జోగినాయుడు , నానాజీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిన గంటా రవితేజ

విశాలాంధ్ర – ఆనందపురం: మండలంలో దిబ్బడిపాలెం ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ వాళ్ళ చదువు ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆహారము గురించి వివరించారు. తరువాత స్కూలు ప్రాంగణమంతా తిరిగి ప్రత్యేకంగా లైబ్రరీ విజిట్ చేసి పిల్లలు అందరూ లైబ్రరీలో బుక్స్ చదివి జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సూచించడం జరిగింది. స్కూల్‌లో ఉన్న సమస్యలును అడిగి తెలుసుకొని వాటికి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు

ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ బాబు, ఎర్ర రాము , శ్రీను, గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 75వ వార్డు టీడీపీ కార్యాలయంలో అల్లూరి జయంతి

విశాలాంధ్ర – పెదగంట్యాడ: ఏపిమన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంని 75వ వార్డు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పులి వెంకటరమణ, ములకలపల్లి పెంటయ్య, ముత్యాలు, మొల్లి శ్రీనివాస్, పిన్నేటి భాస్కర్, నక్క సింహాచలం, మొల్లి రమణ,నామాల శ్రీకాంత్, ఊరుకుటి అప్పలరాజు, అక్తర్, దొమ్మటి అప్పారావు, పెరిమోళ్ళు, సోమ్మినాయుడు, మొల్లి అప్పారావు, వెంకటరావు, రాజుబాయ్, నమ్మి రాము,గోందేశి రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర – ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆనందపురం మండలం సొంత్యాం 33/11 కె వి మరమ్మత్తులు నిమిత్తం అనందపురం మండలంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రామవరం, జిఎస్ అగ్రహారం, గోరింట, ఎర్ర వాని పాలెం, భీ మన్న దొరపాలెం, కోలవాని పాలెం, కనమాం, పప్పలవానిపాలెం, తదితర గ్రామాలకు విద్యుత్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

# 24 గంటల్లో కేసు చేదించాం

## డి.ఎస్.పి సత్యనారాయణ

విశాలాంధ్ర – యలమంచిలి: పట్టణంలో సంచలనం రేపిన సున్నం సతీష్ హత్య కేసు, సతీష్ తల్లి సున్నం రాజానాగ మణి రిపోర్టర్ ఇచ్చిన 24 గంటల్లో పోలీసులు కేసు సేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వరవాడ డిఎస్‌పి సత్యనారాయణ అన్నారు. ఈ విషయంపై గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్‌పి సత్యన్నారాయణ మాట్లాడుతూ కుటుంబ కలహాలు, ఆస్తి కోసమే పథకం ప్రకారం సున్నం సతీష్ కుమార్ మర్డర్ జరిగిందని, ఈ విషయం నిందితులు ఇద్దరూ ఒప్పుకునే లొంగిపోయారని డి.ఎస్.పి సత్యనారాయణ చెప్పారు. వివరాల్లోకెళ్తే పట్టణంలో భవన వీధిలో నివాసం ఉంటున్న సున్నం సతీష్ కుమార్ సున్నం బ్రహ్మజీ సొంత కుమారుడు, ఈ బ్రహ్మజీ మరదలు కుమారున్ని దత్తత తీసుకుని పెంచుకున్నాడు. వీరి ఇద్దరు మధ్యన జరిగిన ఆస్తి తగాదాలే ఈ హత్యకు దారి తీసింది అని, ఈ విషయంలో పెంపకం కుమారుడైన సున్నం సాయి మనోజ్, తన సొంత సోదరుడు దేవులపల్లి రాజేష్ సహకారంతో సున్నం సతీషు హత్యకు ప్లాన్ చేసి నివాసముంటున్న ఇంటిమేడపైకే తీసుకెళ్లి విడుగుద్దులతో గుద్ది చంపినట్లు ఇద్దరు ఒప్పుకున్నారు. ఈ మర్డర్ కేసులో నిందితులైన సున్నం సాయి మనోజ్, దేవులపల్లి రాజేషులను విచారణ జరపగా మృతదేహాన్ని ఎస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో గల పోలవరం కాలువ కెనాల్ పిల్లర్ వద్ద ఖననం చేసినట్లు చెబితే స్థానిక తహసిల్దారు, యలమంచిలి పోలీసు సహకారంతో శవాన్ని వెతికి బయటకు తీసి శవం పాడవడంతో అక్కడే పోస్టార్టం చేసి పోలీసులకు నివేదిక సమర్పించారు. దీనిపై పూర్తి విచారణ అంశాలన్నీ కోర్టుకి సమర్పించి నిందితులను కోర్టుకు హాజరు పర్చున్నట్లు డి.ఎస్.పి సత్యనారాయణ తెలిపారు. వీరిపై రౌడీ షీటర్ కూడా ఓపెన్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సీఐ షేక్ గఫూర్, పట్టణ ఎస్ఐ పాపినాయుడు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందికి జరిమానా

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ తొమ్మిది మదికి 10,000 చొప్పున 13వ ఎం.ఎం కోర్టు జడ్జ్ బి.వి.విజయలక్ష్మి తీర్పు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కె.వి.మురలీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పల రాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 9 మంది పట్టుపడగా వారిని కోర్టులో హాజరు పరచగా ఈ తీర్పు వెల్లడించారు. అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనదారులపై 31 కేసు నమోదు చేసి, రూ.17,585/- జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లాలోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పైడపు నాయుడు హెచ్చరించారు.

# రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి కార్యక్రమాలను ఈనెల ఎనిమిదో తేదీన ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. విశాఖ జిల్లాపార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో అమర్నాథ్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను విశాఖ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి డివిజన్లోనూ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి సేవా కార్యక్రమాలు చేపట్టాలని అమర్నాథ్ కోరారు. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలను, జరిగిన పొరపాట్లను సమీక్షించుకుంటున్నామని, వచ్చే వారం నుంచి పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులను కలుసుకొని వారి మనోభావాలను తెలుసుకుంటారని అమర్నాథ్ వివరించారు. త్వరలోనే పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు కూడా నిర్వహించనున్నామని ఆయన తెలియజేశారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు అయిందని, మరో నాలుగు నెలల పాటు పాలనా విధానాన్ని పరిశీలించి ఆ తర్వాత ప్రభుత్వ పాలనా విధానంపై మాట్లాడతామని అమర్నాథ్ చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించే బాధ్యత తీసుకుంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, తిరిగి వారి అభిమానాన్ని సంపాదిస్తామని ఆయన చెప్పారు. వాలంటీర్ల వ్యవస్థ పై అమర్నాథ్ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు ఎంతో మేలు చేశారని, వారికి అన్ని విధాల సహాయపడ్డారంటంలో ఏమాత్రం సందేహం లేదు., ఇదే సమయంలో వాలంటీర్ల వ్యవస్థ పార్టీ క్యాడర్ను, పార్టీకి దూరం చేసిందన్న అభిప్రాయం కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని అమర్నాథ్ చెప్పారు. పార్టీ కార్యకర్తల ఆలోచనలను, అభిప్రాయాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటామని, వీటిని పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని అమర్నాథ్

తెలియజేశారు. పార్టీ శ్రేణుల మనోభావాలకు అనుగుణంగానే ముందుకు వెళతామని, 2019కి ముందు జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రతి అంశాన్ని మళ్లీ అమలు చేసేలా అడుగులు ముందుకు వేస్తామని, ప్రజలు తమ నుంచి ఏం కోరుకుంటున్నారో తెలుసుకొని, దానికి అనుగుణంగా పార్టీ నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్తామని అమర్నాథ్ వెల్లడించారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగి రెడ్డి , నగర మేయర్ హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, , మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, సమన్వయ కర్త శ్రీ కే.కే రాజు , డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమురి సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవి రెడ్డి, రంగోలి జగన్నాథం,రాష్ట్ర కార్యదర్శి నడింపల్లి కృష్ణంరాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి పిలా ఉమా రాణి , నియోజకవర్గం పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి, పేడాడ రమణి కుమారి, ఫారుఖీ,కార్పొరేటర్లు , అనుబంధ విభాగల రాష్ట్ర ఉపాధ్యక్షులు , అనుబంధ విభాగల జోనల్ ఇన్ చార్జలు అనుబంధ విభాగల జిల్లా అధ్యక్షులు , మండల, క్లస్టర్ పార్టీ అధ్యక్షులు , మండల, క్లస్టర్ ఇన్ చార్జులు , కో ఆప్షన్ సభ్యులు , మాజీ రాష్ట్ర , జిల్లా వివిధ డైరెక్టర్లు, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగల సభ్యులు, అనుబంధ విభాగల జిల్లా కమిటీలు సభ్యులు పాల్గొన్నారు.